# Avionica

HOUSE MAGAZINE OF HAL HYDERABAD DIVISION

P. V. SUBBARAYUDU
SECUNDERABAD (A.P.)
P. V. SUBBARAYUDU
H. NO. 8-78
P. O. BOWENPALLY
SECUNDERABAD



# వవియానికా

జులై-సెప్టెంబర్ 1986








పివి. సుబ్బారాయుడు.
S/o.- సోమయాజులు


కథల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన కథ

యథా ప్రకారం సూర్యుడుదయించాడు, సత్యనారాయణపురం సూర్యకిరణాలతో చైతన్యం నింపుకుంటోంది, పాలవాళ్ళు, కూరగాయలమ్ముకునేవాళ్ళు, పేపర్ వాళ్ళతో సందడిగావుంది, రామ్మూర్తి ఆఫీసు కెళ్ళే హడావుడిలో ఇల్లంతా బొంగరంలా తిరుగుతున్నాడు, మధ్య మధ్య "అబ్బా సుశీ ! దువ్వెన, దువ్వెనేదే, అయ్యో నా షూస్ ఎవరే మంచంకింద తీసింది, సమయానికి పెన్నుకూడా కనిపించి చావటం లేదు, నిన్న చిన్న వెధవ వాడి పెన్ను పాళీ విరిగి పోయిందని నా పెన్ను తీసుకుని హోంవర్క్ చేసుకున్నాడు, ,ఎక్కడ పెట్టాడో ఏమో, ఏమిటీ చొక్కా మీద మరక అబ్బా సుశీ ! వచ్చేటప్పుడు బీరువాలో నుంచి ఒక చొక్కా తోసుకురావే, తొందరగా టిఫిన్ కి అరేంజ్‌మెంట్ చేయి." అని గావుకేక లేస్తున్నాడు.

ఆఫీసు ఇంటికి మూడుమైళ్ళ దూరంలో వుంది, ఒక్క ఐదునిమిషాలు ఆలస్యం అవుతే చాలు ఆఫీసరు తీక్షణ దృక్కులతో ఒళ్ళంతా పొడుస్తా డు. అందుకే గంట ముందే బస్ స్టేజికి వెళ్ళి బస్ కోసం నిరీక్షిస్తుంటాడు, అతనికి తెలుసు బస్సులు సమయానికి రావని, అందుకే బస్‌లు రాకపోతే తనని తాను తిట్టుకుంటూ (గొణుక్కుంటూ) ఎదురు చూస్తుంటాడు, ఇంట్లో వున్నంత సేపు బస్‌ల మీద, బాస్‌మీద కోపం, కూడా అరుపుల రూపంలో వ్యక్త పరుస్తుంటాడు. 'పోని ఆఫీసు దగ్గరగా వెళదామంటే తనకి ఆఫీసు దగ్గరౌతుంది పిల్లలకు స్కూలు దూరమౌతుంది, వాళ్ళని బస్‌లలో పంపిస్తే డబ్బు రెట్టింపవుతుంది, పైగా సమయానికి ఇంటికిరాకపోతే అనుమానాలు, భయాలు, ఆఫీసు దగ్గర ఇంటి అద్దెలు కూడా మెండుగానే వుంటాయి, ఇక్కడనుంచి వెళితేనే హాయిగా వుంటుంది. ఒక గంట ముందుగా బయలు దేరితే చాలు సమయానికి బస్ వస్తే పదిహేను నిమిషాలు ముందుగా ఆఫీసులో వుంటాడు,' అన్న ఈ ఆలోచనలతో ఇల్లుమారడు.

ఇహ ఆ ఇంట్లో పక్కగదిలో నుండి, మృదు మధురంగా లో గొంతుకతో

రామాయణ శ్లోకాలు విని పిస్తున్నాయి, ఆ రామాయణ పారాయణం చేస్తున్న వారి పేరు రుక్మిణమ్మ గారు, ధర్మచింతన, భక్తి తప్ప వేరే ధ్యాస వుండదు, ఇతర విషయాల్లో జోక్యం చేసుకోదు, ఎప్పుడన్నా పిల్లలు నానమ్మా అంటూ దగ్గర చేరితే చిన్ని చిన్ని నీతికథలు చెప్తూ వాళ్ళని నవ్విస్తూ, తను నవ్వుతుంటుంది, ఈమె రామ్మూర్తికి తల్లి అవుతుంది.

ఇహపోతే భర్త ఆఫీసు కెళ్ళే వరకు, పిల్లలు స్కూలు కెళ్ళే వరకు గంజిలో పడ్డ ఈగలా తన్నుకుని అందరికి అన్నీ అమర్చే సుశీల రామ్మూర్తికి ధర్మపత్ని. రామ్మూర్తి ఆఫీసు కెళ్ళి సాయంత్రం ఆరు గంటలకు ఇంటికి వస్తాడు, పిల్లలు మధ్యాహ్నం భోజనాలకి వచ్చి తినేసి వెళ్ళి తిరిగి సాయంత్రం నాలుగు గంటల దాకా రారు వాళ్ళు వచ్చేవరకు కుట్లు, అల్లికలు అల్లుకుంటూ అత్తగారితో సంభాషణలు సాగిస్తుంటుంది. ఈ మధ్య రుక్మిణమ్మగారికి బి.పి ఎక్కువయింది. కళ్ళు సరిగ్గా ఆనటం లేదు. అందుకే చేదోడు వాదోడుగా వుంటోంది. కళ్ళ జోడు పెట్టుకుని రామాయణంలోని ఒక్కో పదం చదువుకుంటూ గడుపుతుంటే ఏమి పనిలేనప్పుడు సుశీల ఆవిడ దగ్గర కూచుని వింటుంటుంది. ఎంత వొంట్లో నలతగా వున్నా 5 గంటలకు స్నానం చేసి మడిగట్టుకుని ఒక గంట ధ్యానం చేయనిదే వుండలేదు. ఇటు అత్తగారికి సహాయం చేయాలో, వంట చేయాలో, భర్తకి అవి ఇవి అందించాలో తెలియక తికమక పడుతుంటుంది. పాపం పిల్లలు వాళ్ళ పని వాళ్ళు చూసుకుంటుంటారు. రుక్మిణమ్మగారు కోడల్ని ఏమి ఇబ్బంది పెట్టక తన పని తాను తడుముకుంటూ చేసుకుంటుంది. అవును మరి తన కొడుకు ఆఫీసు కెళ్ళేవరకు కోడల్ని ఏదోఒక పని చెప్పి విసిగిస్తుంటాడు. తను కూడా ఇబ్బంది పెట్తే ఎలాగనేమో ? స్నానం చేయాలంటేనే కష్టం. ఎందుకంటే బాత్రూమ్ తమ గదికి కొద్ది దూరంలో వుంది, ఇంటికి బాత్రూంకి మధ్యలో నాపరాళ్ళు సరిగ్గా పరవలేదు, ఎత్తుపల్లాలు వుంటుంది ప్రదేశం, అందుకే అక్కడ ఏ రాయి అన్నా తగిలి కింద పడుతుందేమో నన్న భయం. కోడలు బాయిలర్ లోని నీళ్ళు బక్కెట్లో తోడి బాత్రూంలోకి పెట్టి అత్తగారిని బాత్రూం దాకా తెచ్చి వదలి తిరిగి స్నానం చేశాక తీసుకెళుతుంది, రుక్మిణమ్మ గారి తరువాత సుశీల స్నానం చేసి టిఫిను అవి రెడి చేస్తుంటుంది. తరువాతరామ్మూర్తి, పిల్లలు స్నానం చేస్తారు. ఎప్పుడన్నా మరీ పని ఎక్కువగా వున్నప్పుడు నీళ్ళు మాత్రం బాత్రూంలో పెట్టి వెళ్ళిపోతుంది, రుక్మిణమ్మగారు తడుముకుంటూ వెళ్ళి స్నానం చేస్తుంది. స్నానం చేసి మడికట్టుకున్నాక ఇంక ప్రాణం హాయిగా వుంటుంది. దేవుడి సన్నిధిలో కాసేపు కళ్ళు మూసుకుని ధ్యానం చేయవచ్చు.

* * *

"దబ్" :

అన్న చప్పుడు వెంటనే 'అబ్బా' అన్న చప్పుడు విని సుశీల ఒక్కఉదుటన ఇంట్లో నుంచి బయటికి వచ్చింది కింద పడి లేవడానికి ప్రయత్నిస్తున్న అత్తగారు కనిపించింది. "ఏమండీ అత్తగారు పడిపోయారు" అని కేక వేసి ఆమెని లేపడానికి ప్రయత్నం చేస్తూ కూర్చో పెట్టగలిగింది. సుశీల కేక విన్న రామ్మూర్తి ఒక్కసారిగా బయటికి వచ్చి తల్లిని పట్టుకున్నాడు, రుక్మిణమ్మగారికి మాట రావటం లేదు. వయసొస్తుంది, ఎక్కడన్నా దెబ్బతగిలితే ఓర్చుకునే వయసు దాటింది. నెమ్మదిగా ఇద్దరు ఆసరాగ పట్టి బెడ్‌రూంలో మంచం మీద పడుకోబెట్టారు. తల్లిని ఆ పరిస్థితిలో చూసిన రామ్మూర్తికి ఒళ్ళు మండిపోయింది. "నీ కసలు బుద్ధుందా! అమ్మను బాత్రూం దాకా రోజూ తీసుకెళ్తావుగా నీ కేం మాయరోగం వచ్చింది. ఈ రోజు అమ్మను తీసుకెళ్ళలేదు? అని కసురుకున్నాడు. దానికి సుశీల "నేనేం కావాలని చేయలేదు, రోజూ తీసుకెళ్ళటం లేదూ, ఏదో ఈ రోజు తలకాయ నొప్పి గా వుందని కాసేపు నడుము వాలుద్దామనుకున్నాను. అయినా నా ప్రారబ్దం కాకపోతే ఈ కాస్త ఆలస్యానికే అత్తగారు స్నానానికి బయలుదేరాలా, బయలు దేరినా కింద పడాలా' అంటూ" ఆరున్నొక రాగం ఆలపించింది.

ఆమెనేమనాలో తెలియక డాక్టరును పిలుచుకురావడం కోసం బయలుదేరాడు.

డాక్టరిని తీసుకొచ్చాక, ఆయన రుక్మిణమ్మగారిని పరీక్షించి దెబ్బ నెత్తి మీద తగలడంవల్ల చాలా అప్‌సెట్ అయి బి.పి. రెయిజ్ అయిందని అందుకే స్పృహ కోల్పోయిందని, తిరిగి స్పృహ వచ్చేదాకా ఏమి చెప్పలేమని అన్నాడు. ఒక ఇంజక్షను, కొన్ని మందులిచ్చి స్పృహ రాగానే పాలతో పాటు ఇమ్మని చెప్పి వెళ్ళిపోయాడు, ఏమన్నా అవసరం వస్తే హాస్పిటల్ ప్రక్కనే కాబట్టి వొచ్చి చెప్తే తనొస్తా నని చెప్పాడు. సాయంత్రం దాకా స్పృహ కొద్దిగా వస్తున్నా పూర్తిగా తెలివి రాలేదు. కాస్త తెలివి వచ్చినప్పుడు తల్లికి పాలు చెంచాతో నోట్లో పోస్తున్నాడు. రామ్మూర్తి చూపులు నిస్తే జంగా వున్నాయి, తనని కనీ పెంచిన తల్లికి కనీస అవసరాలు చూడలేని మూర్ఖుడు తను, ఎప్పుడు నోరు తెరిచి ఏమి అడగలేదు. ఎప్పుడన్నా చీరలు తీసుకు వస్తే, 'నాకెందుకురా ఇంట్లో వుండేదాన్ని పార్టీలకి వాటికి మీరు బయటికి వెళతారు కాబట్టి కోడలుకు కొనియరా అని' అనేది. అటు వంటి నిస్వార్థపరురాలైన అమ్మ ఈరోజు అచేతనంగా పడుకునుంది రామ్మూర్తి కళ్ళు నీళ్ళను ధారాపాతంగ వర్షిస్తున్నాయి.

అర్ధరాత్రి రుక్మిణమ్మ గారికి కొద్ది కొద్దిగా స్పృహ వస్తోంది. మంచి...నీళ్ళు - మం...చి....నీళ్ళు అని నెమ్మదిగా అంది, ఎవరూ దగ్గర లేరు. పోనీ తనే టేబుల్ దాకా వెళ్ళి నీళ్ళు తాగుదామని లేచి నెమ్మదిగా తడుముకుంటూ వెళుతోంది ఇంతలో ప్రక్క గదిలో నుండి మాటలు వినిపిస్తున్నాయి.

"ఏమండి అత్తయ్యగారి మెళ్ళో ఒక చంద్రహారం వుండేది చూశారా అది కనిపించడం లేదు, ఎక్కడ పెట్టిందో, లేక ఎక్కడన్నా పెడితే, మనకు తెలియదు. ఆవిడ ఒకవేళ......

"సుశీలా" పెద్దగా అరిచాడు రామ్మూర్తి, 'తల్లి చావు బతుకులమధ్య వుంటే తన తల్లి గురించి కాక ఆమె మెళ్ళోవున్న హారం గురించి ఆలోచిస్తున్న భార్యను చూస్తుంటే రాక్షసి, స్త్రీ రూపంలో తన పెళ్ళాంగా జన్మించిందేమో' అని ఆలోచిస్తు న్నాడు.

ఏమీ అనలేని దైన్యత్వం అతన్ని ఆవరించింది. రేపట్నించి ఆఫీసు కెళ్ళిం తరువాత తల్లి పూర్తిగా తేరుకునే వరకు తన భార్యయే చేదోడు, వాదోడుగా వుండాలి. ఇప్పుడు తనేమన్నా అంటే తన తల్లికి సహాయం చేయదేమో అన్న ఆలోచన అతని నవనాడుల్ని కుంగ దీస్తోంది, తిరిగి సిగరెట్ పాకెట్ తీసుకొని తల్లి గదిలోకి వస్తుంటే "మర్చిపోవద్దు" అన్న సుశీల వంక చురచురా చూసి తల్లి దగ్గర కూచున్నాడు అతనికి తెలియదు అతని తల్లి వారి మాటలు విన్నదని, నాల్గుగంటల సమయంలో లేచి "బాబు రామూ ! నాన్న బేగ్ అటక మీద వుంది చూశావు దానిలో హారం వుంది తీసిస్తావు" అన్న తల్లి వంక తమ మాటలు విన్నదేమో నని అను మానం వచ్చింది నెమ్మదిగా వెళ్ళి బేగ్ బేగ్‌లో నుంచి హారం తెచ్చి తల్లి చేతికి- చ్చాడు. దాని వంక ఒక సారి తేరిపారి చూసి "చూడు బాబు నేను ఇంకా ఎంత సేపుంటానో తెలియదు ఇదిగో ఈ హారం కోడలుకి ఇయ్యి బాబు" అన్నది. రామూర్తి తల్లి వంక దైన్యంగా చూసాడు అతడికి తల్లి తన మాటలు విన్నదన్న నిర్ణయానికి వచ్చేసాడు"అమ్మా" అంటూ తల్లి పాదాలకు చుట్టుకొని భావురుమన్నాడు." లేరా లే ఎందుకలా చిన్న పిల్లాడిలా ఏడుస్తావు, ఇది మీ నాన్న నాకు ప్రేమతో చేయించిన కానుకరా ఆ కారుణ్య మూర్తి ఇచ్చిన ఈ హారంలో ఆయన పోయిన తరువాత ఆయన్ని చూసుకుంటున్నానురా, ఇదిగో ఇన్నాళ్లకి నానుండి దీన్ని దూరం చేసి నీకిస్తున్నాను. జాగ్రత్తరా" అంటూ రామూర్తి చేతిలో పెట్టింది. "అమ్మా" ఇంత ప్రేమ, త్యాగం వున్న ఈ హారం తీసుకొని నా భార్య కీయలేనమ్మా ఈయలేను దీన్ని నేను సద్వినియోగం చేస్తాను. ఒక వేళ నా భార్య కిస్తే తాను దానిని మార్చేసి కొత్త నగలు కూడా చేయించుకుంటుంది, ఆ విపరీతాన్ని తాను చూడలేడు అను కుంటూ ఆ హారాన్ని జేబులో వేసుకున్నాడు, అంతే తన బాధ్యత ఐనట్టు చలన రహితంగా వుంది పోయింది. రామ్మూర్తి కళ్ళనుండి అశ్రువులు ధారపాతంగా వర్షి- స్తున్నాయి.

* * *

రామ్మూర్తి భార్య ఆ హారం కోసం ఇంకా ఇల్లంతా వెతుకుతున్నది, రామ్మూర్తి మాత్రం ఏమి మాట్లాడక చూస్తున్నాడు.అప్పుడప్పుడు రామ్మూర్తిని సాధి స్తుంటుంది. ఆ హారం సంగతి అత్తగార్ని అడగనందుకు, ఆమెకి కూడా అను మానంగా వుంది రామ్మూర్తి మీద, అత్త, భర్త ఏమన్నా లాలుచి పడ్డారేమో నని.

రామ్మూర్తి లోలోపల నవ్వుకుంటున్నాడు.'అవును తన భార్య కెలా తెలుస్తుంది, తాను ఆ హారం అమ్మి పక్కనున్న మాష్టారు బీద దంపతాల ఇద్దరు కూతుళ్ళకు వివాహాలు జరిపించాడు. వాళ్ళు మొదలు వొప్పుకోలేదు. తర్వాత తన తల్లి చివరి కోరిక అని చెప్పగా ఊరుకున్నారు. వారుసుఖంగా కాపురాలు చేస్కుంటున్నారు. ఇప్పుడు రామ్మూర్తికి ఏంతో తృప్తిగా వుంది. ఆ హారం అమ్మి ఒక సత్కార్యం జరిపించినందుకు. తనకు తెలుసు అతని తల్లి తండ్రుల ఆత్మలు శాంతిస్తాయని.